JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్థుల ప్రపంచం

అక్టోబరు 2024

అవసరతలో కలిగియున్నవారిని వెదకి వెళ్ళి,
నీవద్ద ఉన్నవాటిని ఇతరులకు

## కరుణతో పంచు!





# ప్రధాన ద్వారము




**ప్రియమైన యవ్వనస్థులకు యేసు క్రీస్తు మధురమైన నామములో నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు!**

ఇప్పుడే 2024 ప్రారంభించినట్లున్నది, అంతలోనే డిసెంబరు నెలలోనికి స్తోత్రములను చేయవలెను.

ఇంకా డిసెంబరు నెల అంటేనే అందరికి, క్రీస్తు జననము యొక్క సంతోషము, మరోవైపు, Christmas పండుగ మరియు పండుగనెల కావడముతో పెద్ద సంతోషము. కాని ఉజ్జీవము కొరకు ఎన్నుకొనబడిన యవ్వనస్థులైన మీ యొక్క హృదయములో జ్వాలగా లేవవలసిన కోరిక ఏమనగా; "ఇది క్రీస్తు జననము యొక్క శుభవార్తను ప్రకటించవలసిన నెల; ఈ సువార్తను క్రిస్మస్ రోజున మాత్రము కాదు డిసెంబరు నెల పూర్తిగా పండుగ జరుపుకొని ప్రకటించవలెను". అందుకొరకే ఈ సంవత్సరము దేవుని యొక్క నడిపింపుదలచొప్పున 1 కోటి కరపత్రముల pack తయారుచేసి ప్రార్థనతో ఇచ్చుటకు ప్రణాళికను సిద్ధముచేసియున్నాము. ఇందులో యవ్వనస్థులైనటువంటి మీ యొక్క పాత్ర, ప్రయాసము మిక్కిలి ఎక్కువ, కాబట్టి యవ్వనస్థులైన మిరు ప్రతి ఒక్కరు ఇందుకొరకు ప్రార్థనతో ప్రయాసపడవలెను. మీరు పొందుకొనిన రక్షణ సంతోషమును ప్రతి యొక్క యవ్వనస్థుడును పొందుకొనవలెను అనేదే మీ యొక్క హృదయ స్పందనగా ఉండవలెను.

**నేటికి పాపముతో పోరాడుచున్న యవ్వనస్థులు కలరు. పలురకాలైన బానిసత్వములో చిక్కుకొని విడుదలకొరకు వేడుకొని నిలబడే యవ్వనస్థులు కలరు.**

- ఇండియాలో సుమారు 16 కోట్ల మంది మధ్యపానమునకు బానిసగా ఉన్నారు.
- సుమారు 1.57 కోట్లమంది మత్తుపదార్థములను వినియోగించుచున్నారు.
- ఇండియా ప్రజల శాతములో 17.8 శాతము మంది పొగత్రాగే అలవాటు కలవారు.
- సంవత్సరమునకు సుమారు 4.12 లక్షల రోడ్డు ప్రమాదాలు జరుగుచున్నది. ఇందులో సుమారు 1.37 లక్షల మంది ప్రాణాలు కోల్పోవుచున్నారు.
- ప్రపంచస్థాయిలో 3 బిలియన్ కన్నా ఎక్కువైన ప్రజలు వీడియో గేములను ఆడుచున్నారు. ఎక్కువైన వీడియో గేముల తాకిడి, పక్షవాత రోగమును కలిగించుచున్నది. ఇందువలన ప్రజలు ఒంటరితనమును ఇష్టపడుచున్నారు. స్నేహితులను కోల్పోవుచున్నారు. విద్య, వృత్తి, నీతిలో ప్రభావములు ఎక్కువగుచున్నది.










**పాపముయొక్క క్రియ దేశములో ఎక్కువగా! సువార్తకొరకో మనుష్యులు కొంచెం.**
**యవ్వనస్థుడా, నీ యొక్క పాత్ర, ప్రయాసము మన భారతదేశమునకు అవసరము.**
**ఈ క్రిస్మస్ రోజులలో తీవ్రముగాను, త్యాగముగా నీవు పనిచేసినట్లయితే, కొన్ని కోట్లను రక్షించి రాజుయొక్క పాదాలచెంతకు చేర్చవచ్చును.**
**యవ్వనస్థుడా, నీ యొక్క శక్తిని తెలుసుకొని పనిచేయుము దేవుడు నీతో ఉన్నారు.**

క్రీస్తు పరిచర్యలో
మోహన్ సి. లాజరస్

# చరవాణిని నియంత్రించుము !

TECH - 11




వందనములు స్నేహితుల్లారా! ఈ టెక్ సందేశము భాగమునకు మరల మిమ్మల్ని ప్రేమతో ఆహ్వానించుచున్నాను. సంవత్సరము యొక్క చివరి నెలలో మనము వచ్చేశాము. క్రొత్త సంవత్సరములోనికి ప్రవేశించునప్పుడు ఖచ్చితముగా ఎక్కువ నిర్ణయములను మనము తీసుకుంటాము. ఎక్కువ నిర్ణయాలు తీసుకొనినను, అందులో ముఖ్యమైన ఒకటి శారీరక వ్యాయామము సంబంధించినదిగా ఉంటుంది. కాబట్టి ఈ నెలలోను మనయొక్క శరీరమును ఎలా కాపాడుకొనుట? అందుకు మన యొక్క చరవాణి ఎలా సహాయము చేయుచున్నది? దానికి సంబంధించిన రెండు చరవాణి యాప్స్ లను గురించి చూద్దాం.

## Google Fit

గూగుల్ సంస్థ పారిశ్రామిక రంగంలో ముందంజ సంస్థగా ఉన్నది. గూగుల్ పలు రకాలైన వసతులను తనయొక్క వినియోగదారులకు అందించుచున్నది. అందులో ఒకటి Google Fit యాప్.

అన్నిరకాల fitness సాధనములను ఈ ఒకే యాప్ ద్వారా పొందుకొనవచ్చును. మీరు ఒక రోజుకి ఎంత దూరము నడుచుచున్నారు. శరీరములో క్రొవ్వు శాతం, క్యాలరీ, పరుగెత్తే వ్యాయామం చేసినట్లయితే దాని వివరము, నడవడము చేసినట్లయితే దాని వివరములు ఈ యాప్ ద్వారా చూడవచ్చును. గూగుల్ ప్లే స్టోరులో ఈ యాప్ ను డౌన్ లోడ్ చేసుకొనవచ్చును.


ఒకసారి login చేసి మీ యొక్క ఎత్తు, బరువు వంటివాటిని నమోదు చేసుకొన్నట్లయితే మిమల్ని మీరే పర్యవేక్షించుకొనుటకు ఈ యాప్ మీకు సహాయము చేయును.




## Calorie Counter - My Fitness pal

ఏ స్థాయికి మనము శారీరక వ్యాయమము చేస్తామో, అదే స్థాయికి ఆహారపు అలవాట్లు శరీరమును ఆరోగ్యముగా ఉంచేది ఆహారము. ఈ యాప్ ద్వారా, మనము మన ఆహారము మరియు వ్యాయామ అలవాట్లలో నిర్దేశించియున్న స్థాయి వైపుకి వెళ్లుచున్నామా అనేదానిని పర్యవేక్షించవచ్చును. బరువును తగ్గించుటయో, బరువును పెంచుకొనుటయో, అదే బరువుతో ఉండుటయో, వీటికి మనము తీసుకునే ఆహారము వ్యాయామము సరిగ్గా ఉన్నదా అని ఈ యాప్ ద్వారా తెలుసుకొనవచ్చును. ఈ యాప్ ను Fitbit వంటి ఇతర యాప్ లతో జతపరచి వినియోగించవచ్చును. ఈ యాప్ ద్వారా స్నేహితులను జతపరచుకొనవచ్చును. దీని ద్వారా, శారీరక వ్యాయామదారులకు ఒక సామాజిక సమతుల్యతను కలిగిస్తుంది.

**ప్రియమైన యవ్వనస్థులారా! మనము ఆత్మీయ జీవితములో ఎదుగుటతోపాటు, శారీరకపరంగా ప్రభువునందు ఎదగవలెను. మన శరీరము దేవుని యొక్క ఆలయం: రాబోవు క్రొత్త సంవత్సరములో, మన శరీరమైనటువంటి ఆలయమును భద్రముగా కాచుకొని ప్రభువుకొరకు ఉజ్జీవములో లేచి ప్రకాశించెదము!**






# కోరికను నెరవేర్చిన ప్రియమైన నాయకుడు!

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావలెను అనే కలతో తండ్రియొక్క ఆదాయాన్ని నమ్మి చదువుచున్న సహోదరి రేచల్ యూనిస్, తన యొక్క జీవితములో ఏర్పడిన ఒక హఠాత్మరిణామలవలన కలిగిన సంఘటనలవలన, కలను సాధించుటకు పలు కష్టాలను, అవమానములను ఎదుర్కొని, వాటిని అధిగమించి సాధించి నేడు తన యొక్క కలను సాధించియున్నారు. వారి జీవితములో జరిగిన మార్పులను గురించి వారివద్దనే అడిగి తెలుసుకుందామా?



## మీ కుటుంబమును గూర్చి చిన్ననాటి ప్రాయమును గురించి చెప్పండి?

నేను బెంగళూరులో ఒక పారంపర్య క్రైస్తవ కుటుంబములో పుట్టి పెరిగాను. మా ఇంట్లో మేము నలుగురు – నాన్న, అమ్మా ఒక తమ్ముడు. క్రైస్తవ కుటుంబములో పుట్టినను, ఆదివారము సంఘమునకు వెళ్ళుట, సండే స్కూలులో కలుసుకొనుట తప్ప, వ్యక్తిగతంగా నాకు యేసయ్యకు ఎటువంటి సంబంధము లేదు. క్రైస్తవ కుటుంబముగా ఉండినను మా ఇంట్లో సినిమా, సీరియల్ చూచుట అని లోక రీతిగానే జీవించాను.

## మీ చిన్ననాటి ప్రాయమును గురించి చెప్పండి?

మా ఇంట్లో నేను పెద్ద కుమార్తెని. నేను ఆడ పిల్లగా పుట్టినందువలన నా తల్లిగారు నన్ను ద్వేషించారు. నేను పుట్టి 3-4 గంటల సేపు నా మొహమును మా అమ్మగారు చూడలేదు. నా అవ్వగారు అమ్మను సముదాయించిన తరువాత నన్ను చూచుకొనుటకు ప్రారంభించారు. నాన్న నన్ను బాగా ప్రేమించారు. చిన్ననాటినుంచే మిక్కిలి ఉత్సాహకరముగాను, చలాకీగాను ఉండేదానిని. క్రీడలోను, నాట్యములోను దిట్ట. మొండితనము కూడా ఎక్కువ. క్రీడారంగములో పెద్ద వీరురాలు కావలెను, ఇంకా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావలెను అన్నదే నా యొక్క కోరికగా ఉండినది. మేము క్రైస్తవులుగా ఉండి, సంఘమునకు వెళ్ళడమే తప్ప, లేఖనము చదివే అలవాటు లేదు. ఆలయములో quiz పోటీలకు మాత్రమే లేఖనము చదివేదానిని తప్ప, వ్యక్తిగతంగా యేసయ్యకు నాకు ఎటువంటి సంబంధము లేదు. ప్రార్థనకొరకు











సమయము వెచ్చించకుండా నామమాత్రము క్రైస్తవురాలిగానే జీవించాను. ఇలాగే నా జీవితము ఉండేది.

**సరే... నామమాత్రపు క్రైస్తవురాలిగా ఉండిన మీరు ఎలా యేసయ్యను తెలుసుకున్నారు?**

నా యొక్క హైస్కూలులో చదువుచున్నప్పుడు, ఒక రోజు ఒక teens fellowshipకు వెళ్దాము అని నా యొక్క స్నేహితులు పిలిచారు. కాని నాకు ఇష్టము లేదు. నేను రాలేదు అని అందరివద్ద చెప్పి వాగ్వాదము చేసి అక్కడికి వెళ్లలేదు. ఇలా కొన్ని నెలలుగ ఆహ్వానించినప్పుడు ఒక రోజు మిక్కిలి ద్వేషముతో. మిక్కిలి మోసకరమైన దుస్తులతోనే వెళ్ళాను. అక్కడ కూర్చొని వాక్యమును విన్నప్పుడు నా యొక్క హృదయములో ఒక శబ్దము వినబడింది. “నాకు నీవు అవసరము; నేను నిన్ను ఎక్కువగా ప్రేమించుచున్నాను” అని చెప్పినవెంటనే నా హృదయము విరిగిపోయింది. వెంటనే ‘అయో యేసయ్య ఇన్ని రోజులు మిమ్మల్ని నేను తెలుసుకొనలేదే’, అని ఆ రోజు రాత్రి ఇంట్లో వెళ్ళి నన్ను యేసయ్యకు అప్పగించుకొని ప్రార్థించాను. “ఇక మీదట నేను జీవిస్తే మీకొరకే; ఇక మీదట నేను మీ వద్ద ఒక రోజు కూడ మాట్లాడకుండా ఉండను” అని చెప్పి అప్పగించుకొన్నాను నాలో ఒక మార్పును చూచుటకు సాధ్యపడినది. నాటి నుంచి నేను యేసయ్యను ఎక్కువగా ప్రేమించుటకు ప్రారంభించాను. ఇప్పటివరకు నాకు యేసయ్య మాత్రమే అన్ని. ఎందుకనగా నా అమ్మగారు నాతో మాట్లాడరు. నా వద్ద ప్రేమ చూపించుటకు ఎవ్వరు లేరు. అందువలన ఏదైనను నేను యేసయ్య వైపు చూస్తాను.

**సూపర్... యేసయ్యను ఎక్కువగా ప్రేమించుటకు ప్రారంభించిన తరువాత జీవితము ఎలా ఉన్నది?**

నాకు చిన్న వయస్సులోనే చదువవలెనన్న కోరిక ఉండేది. నా హైస్కూలు చదువుకంతా బాగా వెళ్ళేదానిని. చదువులో,క్రీడలో ప్రథమ శ్రేణి విద్యార్థినిగా ఉండేదానిని. ఇలా గడుస్తున్నప్పుడు ఒకరోజు అకస్మాత్తుగా నా నాన్నగారు, ఒక సమస్య నిమిత్తముగా ఉద్యోగమును వదిలివేశారు. మాకంతా అది మిక్కిలి దిగ్భ్రాంతికరముగా ఉండినది. ఎందుకనగా మా ఇంట్లో సంపాదించుట మా నాన్నగారు మాత్రమే. నాన్నగారు దీనిని ఆలోచించి ఆలోచించి మానసిక ఒత్తిడికి గురయ్యారు. ఒక పిచ్చివానివలె ఉన్నారు. మేము నలుగురు భోజనము చెయ్యవలెనంటే నా తండ్రిగారు సంపాదించవలెను. అదిమాత్రమే కాకుండా, నేను బాగా చదివి ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావలెనన్నది నా యొక్క కలగా ఉండినది. నా యొక్క కల చెదిరిపోయినదే, ఇక నాకు ఎవరు సహాయము చేస్తారు అని మిక్కిలి విరిగిపోయియున్నాను. నా యొక్క నమ్మకమైనటువంటి నా తండ్రిగారే నన్ను ఎడబాసారు అని మిక్కిలి సొమ్మసిల్లిపోయాను.

**తండ్రిగారి ద్వారా ఎడబాయబడిన పరిస్థితిలో సొమ్మసిల్లిపోయిన మీరు చదువు కొనసాగించుటకు ఏమి చేశారు?**

ఎలాగో పదవతరగతి వరకు చదివాను. ఇంకా ఎలా చదివేది అని మిక్కిలి చింత ఉండేది. నేను చదువుటకు సాధ్యపడుతుందా అని కలతతో ఉన్నాను. మనము జీవించుట కన్నా చనిపోదాము అని తలంచిన రోజులు ఉన్నవి. మనము కుటుంబముగా చనిపోదాము అని మా అమ్మగారు చెప్పేవారు. బంధువులు ఎవ్వరు విచారించుట మాట్లాడుట లేదు. ఆ విధమైనటువంటి పరిస్థితిలో ఎవ్వరూ లేరు అని కలతతోఉన్నప్పుడు యేసు నాతో మాట్లాడారు. హైస్కూలు పాఠశాల అభ్యసించుటకు ఒక ఆలయమునుంచి నాకు సహాయము చేసి నన్ను చదివించారు. నేను ఆ ఆలయమునకు వెళ్ళినదే లేదు. ఇలా, ప్రతి సంవత్సరము fees చెల్లించుటకు ఏమి చేసేది అని కలతతో నిలబడినప్పుడంతా, యేసయ్య



ప్రతిసంవత్సరము సహాయము చేయుటకు మనుష్యులను పంపి చదువుటకు కావలసిన సహాయములను చేయుటకు మార్గమును తెరచారు. పాఠశాల చదువును ముగించి డిగ్రీ చదువుటకు మార్గము ఉన్నదా అని ప్రార్థించినప్పుడు, ఒక కళాశాలలో నా యొక్క ధృవీకరణపత్రములను principalవద్ద చూపించినప్పుడు వారు నా యొక్క certificateను చూసి 50% fees concession ఇచ్చారు. మూడు సంవత్సరములు నాకు ఆ కళాశాల principal గారే ఫీజు చెల్లించుటకు సహాయము చేశారు. కళాశాలలో అందరికి ముందుగా నేను ఒక outstanding studentగా బయటికి వచ్చుటకు దేవుడు కృపను అనుగ్రహించారు.

**హల్లెలూయా...! ఇంతగా ప్రయాసపడి చదివి outstanding student అయిన మీకు ఉద్యోగము వెంటనే లభించిందా?**



ఉద్యోగము కొరకు ప్రయత్నించినప్పుడు, "యేసయ్యా నేను ఎవ్వరి అడిగెదను, ఎక్కడికి వెళ్లెదను, ఎవరు నాకు సహాయము చేస్తారు" అని తలంచినప్పుడు, నన్ను వెదకి ఒక కంపెనీవారు ఉద్యోగము కొరకు ఆహ్వానము ఒకటి వచ్చినది. నేను అక్కడికి వెళ్ళి చూసినప్పుడు నూరు మంది ఉన్నారు. అందులో 5 మందిని ఎంపిక చేసి, ఆ 5 మందిలో చివరిలో నన్ను ఎంపికచేసి నేడు ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో మంచి జీతముతో Senior Software Analystగా ఉండుటమాత్రమే కాక, యువకులకు తర్ఫీదునిచ్చు స్థాయికి నన్ను దేవుడు హెచ్చించియున్నారు. నా తమ్ముడిని B.Com చదివించుటకును సహాయముచేశారు.

**సూపర్... మిమ్మల్ని ఇంతగా హెచ్చించిన దేవుని కొరకు ఏమి చేయుచున్నారు?**

నా యొక్క ఆత్మీయ జీవితములోను పెద్ద మార్పులను దేవుడు ఇచ్చియున్నారు. చిన్న వయస్సునుంచే నాకు యేసయ్య కొరకు పాడవలెనన్న కోరిక ఉండేది. కాని అది జరిగే విషయమా అని తలంచిన రోజులున్నవి. ఇప్పుడు యవ్వనస్థుల మధ్యలో ఆరాధన నిర్వహించుటకు దేవుడు కృపను అనుగ్రహించియున్నారు. అంతేగాక, కళాశాలలో ఆలయములలో వెళ్ళి యవ్వనస్థులకు motivational Speech ఇచ్చుటకొరకు, నా యొక్క సాక్ష్యమును పంచుకొనుటకును దేవుడు కృపను అనుగ్రహించుచున్నాడు.

**యవ్వనస్థులకు ఏమి చెప్పగోరుచున్నారు?**

నేను ఇంతకు మించి చదవలేను, మంచి కళాశాలలో వెళ్ళి చదువుటకు కుదరదు అని చెప్పిన మా బంధువుల మధ్యలో, దేవుడు నాకు ఒక విందును సిద్ధపరచి, ఎక్కడైతే తలదించుకొని నిలబడ్డానో నేడు అదే స్థలములో హెచ్చించియున్నారు. పిచ్చివాని కూతురు ఇక చదవలేదు, చదివినను ఉద్యోగమునకు వెళ్ళుటకు కుదరదు అని చెప్పి అవమానించినవారి మధ్యలో నేడు Senior software Analystగా ఉంచియున్నారు. యేసయ్యను విశ్వసించి ఆయన పాదాల వద్ద వేచియుండి కన్నీళ్ళు విడిచి ప్రార్థించి ఆయన యొక్క చిత్తము చొప్పున చేయుటకు నన్ను అప్పగించుకొన్నందువలన నేడు ఈ హెచ్చుదల. ఒకవేళ మీరు కూడ ఇటువంటి పరిస్థితిలో ఉండినట్లయితే యేసయ్యను దృఢముగా పట్టుకొనండి. దేవుడు మీకు సహాయము చేయును.

**ప్రియమైన యవ్వనస్థులారా! ఎవ్వరి సహాయము లేకుండా యేసయ్యనే నమ్ముకొనిన, సహోదరి రేచల్ తనయొక్క చిన్ననాటి కలను పొందుకొనగలిగినట్లయితే, నేడు మీరు కూడా నా వల్ల కాలేదే అని కలతతో నిలిచియున్నట్లయితే, యేసయ్యను మీ యొక్క నమ్మకముగా ఉంచుకొని, ప్రయాసపడండి! సహోదరి రేచలుకు్క సహాయపడిన యేసు మీకు కుడ సహాయము చేయును.**







# యవ్వనస్థుల ఉజ్జీవ కూడిక

గడచిన సెప్టెంబర్ మరియు అక్టోబర్ నెలల్లో ఆంధ్రా రాష్ట్రం, హైదరాబాద్, నాగర్‌కర్నూల్ మరియు న్యూ ఢిల్లీలో యువకుల ఉజ్జీవ కూడికలు నిర్వహించేందుకు దేవుడు కృపను అనుగ్రహించారు. ఈ సమావేశాల్లో సుమారు 1000 మందికి పైగా యువకులు పాల్గొన్నారు. 'క్రొత్త ద్వారాలు తెరచెదను' అని దేవుడు ఇచ్చిన వాగ్దానము చొప్పున కొత్త రాష్ట్రాల్లో కొత్త ద్వారాలను అనుగ్రహించారు. వచ్చిన యువకులు తమ్మును పూర్తిగా అర్పించారు. ఉజ్జీవము కొరకు తమ నగరాలకు వెళ్లి సువార్తను ప్రకటించి, నశిస్తున్న యువకులను రక్షణ మార్గంలో నడిపించ డానికి తమ్మును అప్పగించుకున్నారు. తమ రాష్ట్రాల కోసం తెరచిన వాకిలిలో నిలబడి ప్రార్థన వీరులుగా దేవుడు వారిని నిలబెట్టాడు. ఇందులో సహో. సామ్ జెబరాజ్ మరియు సహో. అవినాష్ గారికి దేవుడు శక్తివంతంగా ఉపయోగించారు. దేవునికే మహిమ!












Heart Beat

# నా కలల జీవితము



నేను పదవ తరగతి చదువుతున్నాను. నాకు చదవటానికి అంత ఆసక్తి లేదు. నా తల్లిదండ్రుల బలవంతంతోనే పాఠశాలకు వెళ్ళుచున్నాను. Beautician కావాలని ఇది నా కల. కానీ నా తల్లిదండ్రులకు దానిపై ఆసక్తి లేదు. పాఠ్య పుస్తకాన్ని తీసుకున్నప్పుడు చదవాలి అనే ఇష్టమే నాకు లేదు. కానీ నేను కలలు కనడానికి బ్యూటిషియన్ అనే ఆ కళలో నేను ఏమి చేద్దాం అది నా మనస్సులో ఆలోచనలు పరుగెడుతుంది. నా తల్లిదండ్రులు, నేను పదవ తరగతిని అవసరమైన రీతిలో విజయవంతంగా పూర్తి చేయాలని తనిఖీ చేసి Tuition కు పంపి ద్వారా చదువును కొనసాగించమని ఒత్తిడి చేస్తున్నా. నేను Beautician కావాలని చూస్తున్న నా లక్ష్యంతో ఉన్నందువలన నాకు చదువు ఎక్కడంలేదు. నేను ఏమి చేయాలి? నా తల్లిదండ్రుల కోరికను నెరవేర్చాలో? లేదా నా యొక్క కోరికను నెరవేర్చుకొనడమా?

**- లావణ్య కృష్ణగిరి**



ప్రియమైన సహోదరి, మీ యొక్క కల చదువును కన్నవారికొరకు వదులుకోవాల అనే పోరాటములో ఉండుటను నేను అర్థంచేసుకోగలను. లావణ్యా, మీ యొక్క కన్నవారి మీ యొక్క కలను చెరిపివేయలేదు. బదులుగా ఆ కలను గురించి తగిన సమాచారములను మీకు తెలియనందువలన, తప్పుడైన ఒక చదువును చదివి మీ యొక్క జీవితములో మీరు సాధించలేకపోకూడదు అనే ఉద్దేశముతోనే మిమ్మల్ని చదవమని బలవంతము చేయుచున్నారు. మీ కన్నవారు ఎల్లప్పుడు మీకు కీడు చేసేవారు కాదు. బదులుగా, మీరు విజయబాటలో ముందుకుసాగవలెను, సాధించితీరవలెను అనే కోరికగలవారు.



లావణ్యా, మీరు beautician Course చదవవలెను అంటే, basic education ఆవస్యము. 10వ తరగతి అనేది పాఠశాల చదువు యొక్క పునాదిరాయి. ఏ course చదువుకైన basic qualification is 10th or 12th. కాబట్టి, మీకు 10వ తరగతి అనేది మిక్కిలి ముఖ్యము. కాబట్టి మీరు కన్నవారి ఆశచొప్పున 10వ తరగతి కొంచెం శ్రద్ధవహించి చదివినట్లయితే, మీ యొక్క కలల కోరికయైన beautician courseను చదువుటకు ఒక eligibility కలుగును.

మీ కన్నవారు మిమ్మల్ని నియంత్రించుచున్నారు అని ఆలోచించి, చదువును పక్కనబెట్టి, మీ యొక్క కలను మీరే కాల్చివేసికొనకూడదు. ఆ ఒక చర్యను చేయుటకు ముందు కఠిణముగానే



ఉంటుంది. కాని “చేసి చూద్దాం” అనే ప్రారంభించినట్లయితే మిక్కిలి లఘువుగా మారును. లావణ్యా, ప్రస్తుతం మీ యొక్క కోరిక కల మీ యొక్క చేతిలోనే ఉన్నది. దానిని కొనసాగించి లక్ష్యమును సాధించబోవుచున్నారా? లేదా పొందుకొనలేక కోల్పోబోవుచున్నారా?

## కలను సాధించడాన్నికి ఏమి చేయ్యాలి?

ఒక వేళ ఈ 10వ తరగతి చదివినట్లయితే, మీ కన్నవారి యొక్క ప్రేమను, అంగీకారమును మరల పొందుకొనెదరు.

Beautician course గురించిన మంచివాటిని, అందులో ఏమి scope ఉన్నది, దానిని ఎలా ఒక businessగ చేయవచ్చును మీ యొక్క కన్నవారికి ఓపికగా చెప్పండి.

కొద్దిమంది course చదివి తక్కువ ఖర్చుతో beautician jobను ఒక businessగ ప్రారంభించి, ఎలా ప్రస్తుతం పెద్ద levelలో చేయుచున్నారు అనేది అర్థమగునట్లు చెయ్యవచ్చును.

ఇది కళ మాత్రమే కాకుండా, ఆర్థికతను, ప్రజల మధ్యలో అంగీకారమును ఎలా ఇస్తుంది అని కన్నవారికి వివరించి చెప్పండి.

కాని 10వ తరగతి చదువుటవలన మీకు ఫలితము కలదు, మీ యొక్క కన్నవారికి సంతోషము కలదు. So win win strategy for both.


## తప్పుకున్నట్లయితే ఏమి కలుగును?

- 10వ తరగతి చదవకూడదు అని తప్పుకున్నట్లయితే, ఒక Basic Education లేదు అని Beautician Course చదువుటకు సాధ్యపడకపోవచ్చును.
- చదువు లేనప్పుడు, Self-Confidence తగ్గుటకు అవకాశము కలదు. Unwanted Fear మరియు shyness కారణముచేత మీ యొక్క కల ఆటంకపరచబడవచ్చును.
- ఈ వృత్తిలో పలువురితో మాట్లాడి, మెలగవలెను; కాబట్టి Confidence Level తగ్గుటకు అవకాశము కలదు.
- కాబట్టి ఆలోచించి చెయ్యండి. మీ యొక్క స్పష్టమైన నిర్ణయము మీ యొక్క భవిష్యత్తును సరైన పద్ధతిలో నడిపించును.

అన్నింటికి మించి లేఖనమును చదివి ప్రార్థన చేసి, ప్రభువు చిత్తాన్నికి అప్పగించుకొనండి. మీరు ఆశిస్తున్న కార్యం ప్రభువుకు చిత్తమా, ఆయనకు ఇష్టమా అని చూడండి. ఆయన సన్నిధిలో కూర్చొని మిమ్మల్ని అప్పగించుకొని ప్రార్థించినప్పుడు ఆయన మీకు అవసరమైన మరియు సరైన సలహాను ఆయన మీకు ఇచ్చేదరు.




**“మీరు కుడి తట్టయినను ఎడమ తట్టయినను తిరిగినను ఇదే ఇదే త్రోవ దీనిలో నడువుడి అని నీ వెనుకనుండి యొక శబ్దము నీ చెవులకు వినబడును.” (యెషయా 30:21)** అని లేఖనము చెప్పుచున్నది. ఆ యొక్క శబ్దమునకు చెవియొగ్గుటకు అలవరచుకొనుడి. ప్రభువు అన్నింటిని మంచిగా మార్చును. **All the Best.**



# దానియేలు ప్రార్థన

భాగము – 3



ప్రియమైన యవ్వనస్థులకు యేసయ్య యొక్క నామములో నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు. గడచిన సంచికలో దానియేలు యొక్క ప్రార్థనను గురించి మనము ధ్యానించాము. దానియేలు ముమ్మారు ప్రార్థించినందువలన తనను అపవిత్రపరచుకొనకుండా కాపాడుకొనుటయు, దానియేలు విశ్వాస ప్రార్థన అక్కడనుంచి విగ్రహ శక్తులను కదిలించుటను, దానియేలుకు ప్రార్థించే స్నేహితులు ఉండినందువలన తన శోధన కాలములో సులభముగా జయమును పొందుకొనుటయు. దానియేలు ప్రార్థన వలన సాతాను బబులోను యొక్క సరిహద్దులలో క్రియ చేయనీయక నిర్వీర్యముచేయుటను గురించి చూచాము. ఇంకా ఈ సంచికలో దానియేలు ఎలా ఉపవసించి దేశముకొరకు ప్రార్థించారు అనేదానిని గురించి చూడబోవుచున్నాము.

**దానియేలు యొక్క ప్రార్థన ఎలా ప్రభువు వద్దనుంచి జవాబును పొందుకొనినది అని, ఎందువలన దానియేలు ప్రభువుకు ప్రియమైనవానిగా ఉన్నారు అనేదానిని గురించి, దానియేలు ప్రార్థనలో ఉండిన రహస్యములు ఏమి? అనే దానిని గురించి ఈ నెల చూడబోవుచున్నాము.**

## ప్రవచనమును అర్థం చేసుకొని ప్రార్థన

దానియేలను నేను యెహోవా తన ప్రవక్తయగు యిర్మీయాకు సెలవిచ్చి తెలియజేసినట్టు, యెరూషలేము పాడుగా ఉండవలసిన డెబ్బది సంవత్సరములు సంపూర్తియౌచ్చునవని గ్రంథములవలన గ్రహించితిని. (దానియేలు 9:2).

మొదటగా దానియేలు తన దేశమును గురించి, తన ప్రజల గురించి, స్పష్టముగా తెలుసుకొనియుండెను. అనగా ఇశ్రాయేలైనటువంటి తన యొక్క ప్రజలు, డెబ్బది సంవత్సరములు బబులోను రాజును సేవించెదరు (యిర్మీయా 25:11) అని యిర్మీయా ద్వారా చెప్పబడిన ప్రవచనమును గురించి దానియేలు తెలుసుకొని, దాని కొరకు ప్రార్థన చేసెను. 'డెబ్బది సంవత్సరములు బానిసత్వమునుంచి ఒక విడుదల రాబోవుచున్నది! ఇదే విడుదల యొక్క సంవత్సరము! ఇక మీదట ఒక మార్పు వచ్చును' అని దానియేలు తెలుసుకొని ప్రార్థించుటకు ప్రారంభించెను.

ప్రవచనమును తెలుసుకొని ప్రార్థించే వానిగా దానియేలు ఉండినట్లు మనము కూడ, మన దేశమును. గూర్చి

ప్రవక్తల ద్వారా చెప్పబడిన ప్రవచనములను ముందుంచుకొని, దేవుని సన్నిధిలో వేచియుండి, "దేశమును గురించి మీ యొక్క ప్రణాళిక ఏమి? నా జీవితమును గురించి మీ యొక్క ప్రణాళిక ఏమి?" వంటి విషయములను ప్రభువు వద్ద అడిగి, అందుకొరకు బ్రతిమాలి ప్రార్థించవలెను. మీరు దేవుని సన్నిధిలో వేచియుండినప్పుడు, ప్రభువు మీతో మాట్లాడును. దేశము కొరకైన కొన్ని విషయములను బయలుపరచి అందుకొరకు మిమ్మల్ని ప్రార్థించమని చెప్పును.

మన యొక్క ఇండియా దేశమును గురించి పలు దేవుని సేవకులు ప్రవచనములు ప్రవచించియున్నారు. ఈ ప్రవచనములను మనస్సులో ఉంచుకొని మహా గొప్ప ఉజ్జీవము కొరకు మనము ప్రార్థించవలెను. మనము ఉండే కాలము ఏమి? దేశమును గురించిన ప్రభువు యొక్క ప్రణాళిక ఏమి? ప్రభువు దేశములో ఏమి చేయబోవుచున్నారు అనే విషయములను తెలుసుకొని, దేశమును గురించిన ప్రవచనములను పొందుకొని, ప్రార్థించవలెను.

## పాపముకొరకు బ్రతిమాలి ప్రార్థించుట

నేను ఉపవసించి, గోనెపట్టకట్టుకొని, బూడిదలోను కూర్చొని, దేవుడైన ప్రభువును ప్రార్థన ద్వారాను విన్నపముల ద్వారాను వెదకుడకు నా మొహము ఆయనను చూచి... ప్రార్థించి ...నా విన్నపమును దేవుడైన ప్రభువునకు ముందుగా చెల్లించుచున్నాను. (దానియేలు. 9:3,4,20).

దానియేలు ప్రవచనమును అర్థంచేసుకొని ప్రార్థించుట మాత్రమే కాదు, తన ప్రజలయొక్క పాపమే దేవుని ఆగ్రహమునకు కారణము అనేదానిని గ్రహించుకొనెను. ఆ పాపము పరిష్కరించినట్లయితే మాత్రమే తన యొక్క ప్రజలు బబులోను దేశము యొక్క చెరనుంచి విడిపించబడి, మరలా ఇశ్రాయేలు దేశమునకు అడుగు పెట్టగలరు అనేదానిని గ్రహించుకొన్నారు. అందువలన దానియేలు ఉపవసించి గోనెపట్టకట్టుకొని, బూడిదలో కూర్చొని ప్రార్థించెను. ధూళిలోను, బూడిదలోను కూర్చొని అనే వాక్యము, దానియేలు తనను తగ్గించుకొని ప్రార్థించెను అనేదానిని సూచించుచున్నది. గోనె అనునది సాతాను ద్వారా కలిగిన ఒక వస్త్రము. పాత నిబంధన కాలములో రాజులు, ప్రవక్తలు తమ్మును ప్రభువునకు ముందుగా తగ్గించుకొనుటకు సూచనగా, గోనె అనే దారముద్వారా తయారుచేయబడినదానిని ధరించుకొని బూడిదలో కూర్చొని ప్రార్థన చేసెదరు. అదేవిధముగా, మనము కూడా గర్వమును మననుండి దూరము చేసుకొని, ప్రభువుకు ముందుగా మనలను తగ్గించుకొని ప్రార్థించవలెను. అలా మనము ప్రార్థించినట్లయితే ప్లృభువు మనవద్దకు వచ్చును.



దానియేలు పరిశుద్ధముగా జీవించినవారు, ప్రతిరోజు ముమ్మారు ప్రార్థించిన వ్యక్తి! ప్రభువుకు ప్రియమైనవాడు అని సాక్ష్యము పొందుకొన్నవాడు. అయినను తనయొక్క దేశముకొరకు ప్రార్థించినప్పుడు, తాను కూడ ఆ యొక్క పాపమును చేసినట్లుగా చెప్పి, తన ప్రజలతో తనను కూడ కలుపుకొని ప్రార్థించెను. అదేవిధముగా మనము కూడ, మన యొక్క ఇండియా దేశము యొక్క ప్రజలతో మనలను కలుపుకొని, వారు చేసిన పాపములను మన పాపము అంగీకరించి వారి తరపున పాపమును ఒప్పుకొని ప్రార్థించవలెను. విగ్రహ ఆరాధనచేత, వ్యభిచారముచేత మురికిఅయిన మన దేశముకొరకు మన ప్రార్థనతో మనలను కలుపుకొని ప్రార్థించేటప్పుడు, దేశములో ప్రభువు క్షేమమును అనుగ్రహించును.

ఈ విధముగా దానియేలు దేవునియొక్క పరిశుద్ధ పర్వతమునకు నేరుగా తనను విన్నపమును చేసినప్పుడు, నీవు బహు ప్రియుడవు గనుక నీవు విజ్ఞాపనము చేయనారంభించినప్పుడు, ఈ సంగతిని నీకు చెప్పుటకు వెళ్లవలెనని ఆజ్ఞ బయలుదేరెను; కావున ఈ సంగతిని తెలిసికొని నీకు కలిగిన దర్శన భావమును గ్రహించుము (దానియేలు 9:23) అని గబ్రియేలు దూత, పరలోకమునుంచి దానియేలుకు జవాబును ఇచ్చెను.

**మనము కూడా మన యొక్క దేశముకొరకు, ప్రవచనమును ఆధారముచేసుకొని మన దేశముయొక్క పాపమును ప్రభువు క్షమించునట్లు బ్రతిమాలి ప్రార్థించినప్పుడు, ఆ ప్రార్థనను ప్రభువు తీక్షణముగా గమనించి అందుకు సమాధానమును అనుగ్రహించును. మన యొక్క ప్రార్థన పరలోకము యొక్క దృష్టిని మన వైపు మరల్చవలెను. మనము ప్రభువు వద్ద విజ్ఞాపనము చేయుచున్నప్పుడు, పరలోకమునుంచి జవాబు రావలెను. అటువంటి ప్రార్థన వీరులుగా ప్రభువు మిమ్మల్ని మార్చి, దానియేలు యొక్క ప్రార్థన అనుభవములోనికి మిమ్మల్ని కూడా నడిపించునుగాక. "దానియేలుగా మారుటకు నన్ను అప్పగించుకొనుచున్నాను" అని ప్రభువు వద్ద మిమ్మల్ని అప్పగించుకొనండి. ప్రభువు మీ ద్వారా దేశములో పెద్ద కార్యములను జరిగించును.**





# సేవ యొక్క చిహ్నము!


**ప్రియమైన యవ్వనస్థులకు నా యొక్క ప్రియమైన శుభములు! జీవితము అనేది జీవించుటకే. కాని, ఈ ప్రపంచములో మనము కలిగియున్న ఒకే జీవితమును ఎలా శక్తికొలది ఉపయోగపడుచున్నాము, ఇతరులకు ఎంత ఉపయోగముకలవారిగా ఉన్నాము అనేదాంట్లోనే మన జీవితము యొక్క విజయము ఉన్నది. ఇక్కడ, తన జీవితకాలములో ప్రతిక్షణమును అప్పగించుకొని జీవించిన మిక్కిలి ప్రత్యేకమైన సాధకునిగా రతన్ టాటా యొక్క ప్రయాణమును చూద్దాం!**

1937వ సంవత్సరము డిసెంబరు 28 న, నేవల్ టాటా మరియు సోనా టాటా దంపతులకు కుమారునిగా జన్మించినవారే రతన్ టాటా. అయనకు 10 ఏండ్లు ఉండినప్పుడు ఆయన యొక్క తల్లిదండ్రులు విడిపోయారు. తల్లిదండ్రుల ద్వారా ప్రేమ దొరకని పరిస్థితి ఒక వైపు ఆయనను వేదించగా, తరువాత తరువాత ఆయన యొక్క తల్లిదండ్రులయొక్క రెండవ వివాహము ఆయన యొక్క స్నేహితుల మధ్యలో ఈయనను వెటకారమునకు గురిచేసినది.

కాబట్టి ఆయన యొక్క అమ్మమ్మగారు నవాజ్బాయ్ టాటా ద్వారా ఈయన పెంచబడ్డారు. తన యొక్క పాఠశాల చదువును బాగా చదివి, 1975 వ సంవత్సరము హార్వర్డ్ బిజినెస్ పాఠశాలలో (Harvard Business School) ముందస్తు నిర్వహణ ప్రణాళిక (Advanced Management Programme) పూర్తి చేశారు. తనను ఇంకా చైతన్యపరచుకొనిన సందర్భములో, ప్రసిద్ధిగాంచిన మరియు అతిపెద్దదైన సంస్థయైన ఐ.బి.యం-లో (IBM) ఉద్యోగము చేయుటకు ప్రారంభించారు. ఇండియాకు తిరిగి వచ్చిన రతన్ టాటా 1962వ సంవత్సరములో తన యొక్క కుటుంబ వాణిజ్యములో పాలుపంచుకొనుటకు ప్రారంభించారు. టాటా ఇతని యొక్క స్వంత సంస్థగా ఉండినను ప్రారంభములో నీలిరంగు వస్త్రము ధరించి ఒక శ్రామికునిగా ఉద్యోగమును ప్రారంభించారు. చిన్న చిన్న వస్తువులనుంచి సంస్థలో అన్ని సామగ్రలను స్పష్టముగా నేర్చుకొన్నారు. తరువాత తన యొక్క కఠోర శ్రమకు ఫలితముగా 1991లో టాటా గ్రపుయొక్క యజమానిగా, నిర్వాహకునిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ బాధ్యతలు స్వీకరించిన తరువాత టాటా గ్రపు అంతర్జాతీయ మార్కెటులో అతిపెద్ద అభివృద్ధిని సాధించి. విదేశీ సంస్థలైనటువంటి కోరస్, జాగ్వార్, లెంట్ రోవర్ వంటి వాటిని తన యొక్క గ్రపుకింద తీసుకొనివచ్చారు.

ఒకసారి మధ్యతరగతి కుటుంబం ఒకటి బైకులో కష్టముతో ప్రయాణించుట చూచిన రతన్ టాటా, దేశము మొత్తము మధ్యతరగతి ప్రజలను పరిగణనలోనికి తీసుకొని, తక్కువ ధరలో చిన్న కారును రూపొందించవలెను అనే 'టాటా ఇండికా' కారును రూపొందించారు. ఇది మాత్రమే కాకుండా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (TCS) సంస్థ ద్వారా ఇండియాలో ఐ.టీ రంగంలో మార్గదర్శకంగా పలు వేలకొలదికి

ఉద్యోగ అవకాశమును అందించారు. ఉక్కు రంగములోను తన యొక్క కాలును మోపారు రతన్ టాటా. నేడు TATA Steels ఇండియాలో చక్కగా సేవలందించుచున్నది. మోటార్ వాహన రంగములో మహా గొప్ప మార్పును తీసుకొచ్చారు. మనము తినే ఆహారములో వేసే ఉప్పు మొదలుకొని, టీ, చేతి గడియారములు, ఉక్కు, నగలు, టాటా పవర్, టాటా టెలికమ్యూనికేషన్స్, రాజ్ హోటల్ వరకు ప్రతిదాంట్లోను టాటా తన యొక్కకాలును మోపారు.

ధనము మాత్రమే జీవితము అని ఎల్లప్పుడు తలంపు కలిగియుండకుండా, ఇతరులకు సహాయము చేసే తలంపే రతన్ టాటా వద్ద ఉండినందువలన, పేద పిల్లలు, వికలాంగులు మరియు ఆదరణ కోల్పోయిన పిల్లలు అని పలు లక్షల మందికి తన యొక్క ఇతర శాఖల ద్వారా పలు సహాయములను చేసియున్నారు. కరోనా నివారణ నిధిగా 1,500 కోట్ల రూపాయలను మన దేశమునకు అందించియున్నారు. ఇందువలన ఇండియాలో ముఖ్యమైన సేవా కార్యాలయములలో టాటా trusts కలదు. 2022వ సంవత్సరములో ఆయన యొక్క నికర విలువ రూ.3,800 కోట్లుగా అంచనావేయబడినది. ఐ ఐ ఎఫ్ ఎల్ వెల్త్ హారున్ ఇండియా ధనవంతుల జాబితాలో 421-వ స్థానమును పట్టుకొన్నారు. దానికి ముందు సంవత్సరము రూ.3,500 కోట్లతో 433-వ స్థానమును ఉన్నారు. టాటా గ్రూప్ తన యొక్క సంస్థలలో మొత్తము ఆదాయములో 66 శాతమును సేవా సంస్థలకు అందించుచున్నది, జూలై 31, 2023వ సంవత్సరము పరిస్థితి చొప్పున, టాటా గ్రుప్పు 29 సాధారణ వర్తక సంస్థలను కలిగియున్నది. దీని మొత్తము షేర్ విలువ రూ.300 బిలియన్ అగును. ఇంత పెద్ద ధనవంతునిగా ఉండికూడా తనను సాధారణ వ్యక్తిగానే చూపించుకొన్నారు రతన్ టాటా.

ఇతని యొక్క దయగల హృదయమునకు పద్మభూషణ్, పద్మవిభూషణ్, కార్నగి పథకం, సింగపూర్ ప్రభుత్వం అందించిన గౌరవ కుటుంబముల అంతస్తు, బ్రిటీష్ ప్రభుత్వపు, హానరరీ నైట్ కమాండర్ ఆఫ్ బ్రిటీష్ ఎంపైర్ వంటి గౌరవ బిరుదులను సేవ సంస్థలకు కూడా. ఇటువంటి ఆయన యొక్క ప్రతి పని సమాజములో గల అందరి హృదయములను ఆకర్షించింది. దాని కారణముగానే 140 కోట్ల మంది జనసాంద్రత కలిగిన ఇండియా దేశములో ప్రశంసించబడే పారిశ్రామికవేతలలో ఈయన మొదటి వ్యక్తిగా ఉన్నారు.

**దీనిని చదివే స్నేహితుల్లారా, జీవితము అనేది సులభమైనది కాదు, దానిని సరైన ఎదుర్కొనేవారిచేత మాత్రమే రతన్ టాటావలె విజయమును పొందుకొనుటకు అవుతుంది. రతన్ టాటా పారిశ్రామికవేతగా ఉండటమువలన మాత్రమే జీవితములో విజయము సాధించలేదు. ఇచ్చే స్వభావమే అందరి మనస్సులోను ఇతనిని స్థిరమైన స్థానమును పొందుకొనజేసినది. సాధించుటలో సంతోషము చూచుట మాత్రము కాకుండా ఇచ్చుటలో ఆయన సంతోషము ఉండినది. భవిష్యత్తు ఇండియా త్వరలో శక్తివంతముగా మారవలేనంటే ఇతనివలె అనేక రతన్ టాటాలు అవసరము. ఎవరికి తెలుసును మీరు కూడా అందులో ఒకరిగా ఉండవచ్చును...!**


## యేసు విడిపించుచున్నాడు

# ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!

**చిత్తూరులో**
D.No. 2-1016, 1st Floor,
Kamlambal Street,
Readspet,
Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
**Ph: 94877 34603.**

**హైదరాబాద్ లో**
No. 6-3-1090/C/4,
Rajbhavan Road,
Somajiguda,
Hyderabad - 500 082.
**Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020**

**తిరుపతి లో**
D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
**Ph: 94889 38305**

**సికింద్రాబాదులో**
2nd Floor, Kiran Arcade,
100, S. D. Road,
Opp: Minarva Complex,
Secunderabad - 500 003,
Telangana State.
9177835305

**Timing: 9:00 A.M. to 7:00 P.M.**

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.



మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు,
**సహో. మోహన్ సి లాజరస్**

# పంచి ఇవ్వండి!





ప్రతి సంవత్సరము క్రిస్మస్ రోజులు దగ్గరగా వచ్చే సమయములో, “క్రొత్త వస్త్రములు కొనుట అలంకారమైన బొమ్మలు ఉంచుట, తోరణములు మరియు రంగులమయమైన దీపములతో ఇంటిని అలంకరించుట మరియు క్రీస్తు పుట్టుక అని పలువాటిని ప్రణాళికతో చేయుట, స్నేహితులతోను బంధువులతోను బహుమతులను, తీపి మిఠాయిలను పంచుకొనుట” వంటి పలువిధములైన రంగులను ఉంచుట ఇవన్ని ఒక ఎత్తు. మంచి వసతులతో జీవించే మన సహోదరులు మరియు బంధువులకు క్రీస్తు యొక్క ప్రేమను పంచుకొనుట తప్పించి, మనకన్నా దీన స్థితిలో ఉండేవారితో క్రీస్తు ప్రేమను పంచుకొనుటతో పాటు ఖచ్చితముగా మనలో మంచి మానసికానందము సంతోషము కలుగును అనేదాంట్లో ఎటువంటి సందేహము లేదు. “నీవు విందు చేయునప్పుడు బీదలను అంగహీనులను కుంటివాండ్రను గ్రుడ్డివాండ్రను పిలువుము. నీకు ప్రత్యుపకారము చేయుటకు వారికేమియు లేదు గనుక నీవు ధన్యుడవగుదువు; నీతిమంతుల పునరుత్థానమందు నీవు ప్రత్యుపకారము పొందుదువని చెప్పెను.” (లూకా 14:13,14).

## మీ వద్ద ఉండువాటిని పంచి ఇవ్వండి


కలిగినవారు, లేనివారితో పంచుకొనె రోజే క్రిస్మస్ అవుతుంది. సంవత్సరమంతా చేసుకొనబడే క్రిస్మస్ వేడుక మన యొక్క సంతోషము కొరకా? లేదా, ఇతరులను సంతోషపరచుట కొరకా? అనే దానిని కొంచెం ఆలోచించి చూడండి. యేసు బీదలవద్దను, అనాధ పిల్లల వద్దను, వితంతువుల వద్దను కరుణ కలిగినవానిగా ఉండెను. “మిక్కిలి అల్పులైన యీ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు



చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనును" (మత్తయి 25:40) ఆకలితో ఉండేవారికి ఆకలి తీర్చుటకును, వస్త్రము లేనివారికి వస్త్రము ఇచ్చుటకును అవసరతలలో ఉండువారిని వెదకి వెళ్ళి తనవద్ద వున్నదానిని ఇతరులకు పంచి ఇవ్వవలెననుటయే దేవుని యొక్క ఇష్టముగా ఉన్నది. కాని మనలో అనేకులు దీనిని చేయుట తప్పిపోవుచున్నారు. అవసరతలలో ఉండేవారిని చూసి చూడనివారిగాను, వారికి మన హృదయమును మూసివేసినవారిగాను ఉండుటవలన మనలో ఎల్లప్పుడు ఒక దేవుని ప్రేమ బయలుపడదు. "సహోదరుడైనను సహోదరియైనను దిగంబరులై ఆ నాటికి భోజనము లేకయున్నప్పుడు. మీలో ఎవడైనను శరీరమునకు కావలసినవాటిని ఇయ్యక సమాధానముగా వెళ్లుడి, చలి కాచుకొనుడి, తృప్తిపొందుడని చెప్పినయెడల ఏమి ప్రయోజనము?" (యాకోబు 2:15,16). మీవద్ద ఉండేవాటిని బీద-దీన ప్రజలతో పంచుకొని క్రీస్తుయొక్క ప్రేమను బయలుపరచండి; ఖచ్చితంగా క్రీస్తు మీలో మహిమపరచబడును.!

## సువార్తను పంచుకొనండి

క్రిస్మస్ రోజులు క్రీస్తుయొక్క సువార్తను ప్రకటించుటకును, యేసయ్య యొక్క ప్రేమను పంచుకొనుటకును మంచి సమయముగా ఉన్నది. మీరు ఎప్పటికప్పుడు కలుసుకునే మనుష్యులు, స్నేహితులు మరియు




కలిసి చదివే లేదా ఉద్యోగము చేసే ప్రతిఒక్కరికి సిగ్గుపడకుండా క్రీస్తు ప్రేమను పంచుకొని సువార్తికునియొక్క పనిని చెయ్యండి.

పరలోకములో పెద్ద భాగ్యమును, సంతోషమును పొందుకొను ఆత్మ ఆదాయము చెయ్యుటే మంచి మార్గము అవుతుంది. మనము అనుభవించు సమస్త ఆశీర్వాదములను దేవుడు మనకు ఈ విధముగానిచ్చి. దానిని ఉపయోగకరముగా ప్రజలను ఆదాయము చేసినట్లయితే మీ నిమిత్తముగా పరలోకములో మిక్కిలి సంతోషము కలుగును.


**"భూమిమీద మీ కొరకు ధనమును కూర్చుకొనవద్దు; పరలోకమందు మీకొరకు ధనమును కూర్చుకొనుడి" (మత్తయి 6:19,20)**

అని యేసు చెప్పినట్లు, ఈ డిసెంబరు నెల మొత్తము మీ ద్వారా ఎంత మంది ప్రజలకు క్రీస్తుయొక్క ప్రేమను పంచుకొనుటకు సాధ్యపడుతుందో అంత మందికి పంచుకొనండి. మీ కొరకైన ధనము పరలోకములో వేచియుండును.

**నాకు ప్రియమైన యవ్వనస్థులారా, లోకములో జన్మించేటప్పుడు మనము దేనినీ తీసుకొని వచ్చుటలేదు. దేనిని తీసుకొని పోవుటలేదు. నిరంతరముకాని లోక ప్రకారమైన ఈ లోక ధనమును చేర్చుకొనుట ఎంత ప్రయాసపడుచున్నామో, దాని కన్నా ఎక్కువగా పరలోకములో ధనమును చేర్చి ఈ డిసెంబరు నెలలో ప్రయాసపడెదము. మీ ద్వారా సాధ్యమైనంత మట్టుకు బీద-దీన ప్రజలకు, అనాథలకు, విధవరాండ్రకు, దేవుని ఎరుగని అన్యజాతి ప్రజలకు యేసయ్య యొక్క ప్రేమను అర్థం చేసుకొనుటకు ప్రయాసపడుడి. మనలను మంచిని చేయుటకు శక్తి ఉండినప్పుడు దానిని చెయ్యండి.**

# భారము కలిగిన తిమోతి

భాగము-10





Hi friends, అందరు ఎలా ఉన్నారు? ఈ శీర్షిక ద్వారా మరలా మిమ్మల్ని కలుసుకొనుట నాకు మిక్కిలి సంతోషము! మిమ్మల్ని అందరిని క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు. ఇంతవరకు మనము తిమోతి యొక్క చిన్ననాటి ప్రాయమును గురించి, యవ్వన ప్రాయము, ఎదుర్కొనిన సవాళ్లు, పరిచర్యలు అని పలు సమాచారములను తెలుసుకొన్నాము కదా? నిజముగానే ఈ శీర్షిక మీకు ఉపయోగకరముగా ఉండినది అనే దానిని నమ్ముచున్నాము.

ఈ నెల మనము మిక్కిలి ముఖ్యమైన భాగములోనికి వచ్చియున్నాము friends. అవునండి ఇదే ఈ శీర్షిక యొక్క చివరి అధ్యాయము కూడా. ఈ నెల దేనిని గురించి చూడబోవుచున్నాము అని Excitedగా ఉన్నారా? కొద్ది మంది కనిపెట్టేసారు కదా. మ్.... మీరు guess చేసినది correct. మనము మన శీర్షిక కథానాయకుడైనటువంటి తిమోతియొక్క చివరి రోజుల గురించి చూడబోవుచున్నాము. రండి శీర్షికలోనికి వెళ్దాము.

## తిమోతి యొక్క చివరి పరిచర్య

తిమోతి కొరింథి పట్టణములో యేసయ్యను ప్రసంగించిన దాని నిమిత్తము చెరపట్టబడియున్నారు. ఆయన విడుదల పొందుకొనిన తరువాత ఆయనతో కలిసి రోమా నగరములో సంఘమును నవీకరించుటకు అపొస్తలుడు బర్నబా కోరారు. కాని తిమోతి ఎఫెసు సంఘములోనే తనకు ఆహ్వానము ఉంది అని విశ్వసించారు. బర్నబా, చీప్పురు ద్వీపమునకు తిరిగిన తరువాత, తిమోతి ఎఫెసు సంఘములో తన పనిని కొనసాగించి, దీర్ఘకాలముగా ఆ సంఘములో పీఠాధిపతులుగ ఉన్నారు.

చూశారా friends, బర్నబా తనను ఆహ్వానించినప్పుడు తిమోతి తనకు అనుగ్రహించబడిన పరిచర్యలో స్పష్టముగా ఉన్నారు. తనకు ఇవ్వబడిన పరిచర్య భాగము ఏదో ఒక స్పష్టముగా తెలుసుకొని దేవుని యొక్క చిత్తమును చేశారు. నేడు మనమందరము పరిచర్య చేయుచున్నాము. కాని దేవుని యొక్క చిత్తము చొప్పున దేవుడు మనకు అనుగ్రహించిన స్థలములో పరిచర్య చేయుచున్నామా అని ఆలోచించి చూడండి.

మ్... ఒక నిమిషము.. మనము యవ్వనస్థునిగా చూచిన తిమోతి యవ్వనస్థుడు కాదండి, ఇప్పుడు ఆయనకు 80 సంవత్సరములు.

## పరిచర్య రంగమైన ఎఫేసు, డయానా

ఈ ఎఫెసులో డయానా గుడి, ఈ ప్రపంచములో ప్రసిద్ధిగాంచిన గుడి అవుతుంది. ఎఫెసు ప్రజలు పలు సంవత్సరములుగా అనుసరించుచుండిన స్త్రీ దేవత ఇదే. ఇది వివాహము కాని మహిళ దేవతగా ఎంచబడుచున్నది. మహిళలకు సంతాన భాగ్యము

ఇచ్చేదిగాను, రోమీయుల యొక్క అడగి జంతువు దేవతగాను, చంద్రుడు మరియు ప్రకృతి దేవతగాను ఎంచబడినది. ఈ డయానాకు 423 అడుగుల పొడవు, 220 అడుగుల వెడల్పు, 60 అడుగుల ఎత్తు, 127 తెలుపు రంగు గోళీలతో పెద్ద స్థూపములను కలిగిన ఒక పెద్ద బ్రహ్మాండమైన గుడి ఎఫెసులో ఉండినది. ఈ గుడి ప్రపంచ అతిశయముగా ఆ కాలములో ఎంచబడినది. డయానా యొక్క విగ్రహము వెండిచేత చేయబడి అనేక ప్రజలకు అమ్మబడినది.

దీని వలన ఆ గుడి పూజారులు ఎక్కువ లాభము పొందారు. ఈ డయానాకు పూజ చేసేందుకు ప్రత్యేక గుడి పూజారులు ఉన్నారు. డయానాకు ప్రత్యేక పండుగ రోజులు జరుపుటతో పాటు. అప్పటి ప్రజలు త్రాగి, ఆడి పాటి సంతోషించారు.

ఎఫెసు పట్టణము సాంప్రదాయ అలవాట్లవలన నిండియుండినది. ఎఫెసు వ్రాతలు అనే పేరులో మంత్రించిన తాయత్తులు ఎక్కువ ధరకు అమ్మబడినది. ఈ తాయత్తు బిడ్డను కని, సర్వసంపద అనే పలు ఆశీర్వాదములకు కారణముగా ఉండినట్లు ఎంచబడుచున్నది ఎంచి ఈ తాయత్తును ప్రపంచములో అన్ని ప్రాంతములలోనుండి ప్రజలు వెదకి వచ్చి కొన్నారు.


ఇలా పారంపర్యముగా పట్టణములోనే సుమారు 3 సంవత్సరములు పౌలు అక్కడ బాస చేసి పరిచర్య చేశారు. పౌలు మరియు ఆయన యొక్క బృందము వారి పరిచర్య ద్వారా ప్రజలు పలువురు యేసయ్యను అంగీకరించారు. ఇందువలన యేసయ్యను వెంబడించి, ప్రజలు డయానాను మరచిపోయారు అనే భయము పూజారులకు కలిగినది. అదే అప్పటి సమయములో కలవరము కలుగుటకు కారణముగా ఉండినది.

ఇటువంటి స్థలములో పరిచర్య చేయుట కష్టమే. కాబట్టి పౌలుతో ఉండిన కొద్ది మంది ఆయనను వదిలి తొలగినారు. వారి మధ్యలో తిమోతి మాత్రమే కొనసాగి పౌలుతో పరిచర్య చేశారు. పౌలుకు ఇంకా అక్కడ పరిచర్యను కొనసాగించారు.

## తిమోతి మరణం

కీ.శ.97లో ఒక రోజు ఈయన డయానా గుడికి దగ్గరగా ప్రసంగించుచుండెను. ఈ గుడికి చెందినవారు అక్కడికి వచ్చి ఆయనను ప్రసంగించ కూడదు అని బెదిరించారు. అయినను ఈయన ఇటువంటి వాటికి బయటపడకుండా యేసయ్యను ప్రసంగించుటను కొనసాగించినందువలన, వారు ఈయనను పట్టుకొని బెత్తములతో తీసుకొని రక్తము చిందించే కొలది కొట్టి, రక్తం చిందించే కొలది వీదులు మొత్తము ఈడ్చుకొని వెళ్ళి చివరిగా ఆయన మీద రాళ్ళను రువ్వి ఆయనను కఠోరముగా చంపారు తిమోతి మరణించేటప్పుడు ఆయనకు 80 సంవత్సరములు.

చక్కనైన పరిచర్య కొరకు పెంచబడిన తిమోతి హత సాక్షిగా మరణించారు. మంచి పోరాటమును పోరాడి ముగించారు. పౌలు మాత్రమే కాకుండా యేసు క్రీస్తు కూడా తనను నమ్మి తనకు అప్పగించుకొనిన పరిచర్యలో నిజముగా ఉండిన చివరి వరకు శక్తివంతముగా వైరాక్యముగా ఆయన కొరకు పరిచర్య చేసి అనేకులను రక్షణలోనికి నడిపించి నేటికి మన ద్వారా మాట్లాడబడుచున్నారు. ఆయన విత్తిన విత్తనము నేటికి ఫలమునందించుచున్నది.



**ఇన్ని వ్యతిరేకతలు నిండిన ఈ స్థలములో సులభముగా అసాధ్యముగా తన యొక్క 80 యేట వరకు వెంబడించి పరిచర్య చేసిన తిమోతి నిజముగానే వీరము కలిగిన తిమోతి కదా? నేటికి ఎఫెసు వలె Strong holds ఉండే స్థలములలో ప్రభువు మనలను పరిచర్య చేయుటకు మనలను ఆహ్వానించునప్పుడు మనము భయపడుచున్నామా? పరిశుద్ధాత్ముడు సహకారముతో భయమును తొలగించి తిమోతి వలె వీరము కలిగి లేచెదము, ప్రభువు మన ద్వారా ఆ స్థలములను కదిలించును, సిగ్గరితనము కలిగిన భయము నిండిన ఒక సాధారణ యవ్వనస్థుడు వీరునిగా మారిన చరిత్ర ఇదే.**

- వీర శకము ముగిసినది...

# ప్రార్థించే హస్తముతో



## లైంగిక వేదింపులు

ప్రపంచము మొత్తము 18 వయస్సుకు ముందుగానే సుమారు 37 కోట్లకు ఎక్కువైన చిన్నారులు మరియు మహిళలు లైంగిక వేదింపులకు లోనగుచున్నారు అని యూనిసెఫ్ అధికారింగా తెలియజేయుచున్నది. 8 మందిలో ఒకరు 18 సంవత్సరములకు ముందుగానే లైంగిక వేదింపుకు లోనగుచున్నారు. 14 వయస్సునుంచి 17 సంవత్సరములకు గల చిన్నారులు. 14 వయస్సు నుంచి 17 సంబంధించిన చిన్నారులు మిక్కిలి ఎక్కువగా ప్రభావితమగుచున్నారు. దీని వలెనే 24 మొదలుకొని 75 వయస్సుకు సంబందించిన 31 కోట్ల పురుషులు 11 మందిలో ఒకరు వ్యభిచారము లేదా లైంగిక వేదింపులకు గురవుచున్నారు.


### ప్రార్థన విన్నపములు !

1) చిన్నారులకు వ్యతిరేకమైన లైంగిక వేదింపులు ఆటంకపరచబడునట్లు ప్రార్థించండి.

2) లైంగిక వేదింపులకు లోనయ్యే చిన్నారుల మీద దేవుని భద్రత కలుగునట్లు ప్రార్థించండి.

3) లైంగిక వ్యభిచారముతో పాటు మహిళలు మరియు చిన్నారులకు భవిష్యత్తుకాల జీవితమును దేవుడు ఏర్పరచుటకు ప్రార్థించండి.

4) లైంగిక వేదింపులో పాల్గొనే వ్యక్తులలో మారుమనస్సు పొందుకొనునట్లు ప్రార్థించండి.



## మధ్యపానమునకు బానిస

ఇండియాలో 10 మొదలుకొని 10 వయస్సుకు సంబందించిన 30 లక్షల మంది యవ్వనస్థులు, మరియు 18 మొదలుకొని 75 వయస్సుకు సంబందించిన 15.1 కోట్ల మంది మధ్యపానమునకు బానిసగా మారియున్నారు. మన దేశములో ముగ్గురిలో ఒకరు మధ్యపానమునకు బానిసయైయున్నారు. మధ్యపానమునకు బానిసగా మారిన పర్యవసానముగా, సంవత్సరమంతా 30 లక్షల మంది మరణించుటతోపాటు. నిమిషమునకు 6 మంది మరణమును ఎదుర్కొనుచున్నారు. అదే సమయములో, 18% మంది ఆత్మహత్య ప్రయత్నించుచున్నారు, 27% మంది ప్రమాధాన్నికి గురయ్యి మోసకరమైన గాయము పొందినవారుగాను ప్రపంచ పర్యావరణ సంస్థ హెచ్చరించుచున్నది. యవ్వన సమాజముతో మధ్యపానమునకు బానిసగాను హెచ్చరిక ఐదు రెట్లుగా హెచ్చించబడియున్నది. తమిళనాడులో మాత్రము 2.2 కోట్ల మంది ప్రజలు మధ్యపానమునకు బానిసయైయున్నారు.

### ప్రార్థన విన్నపములు !

1) మధ్యపానమునకు బానిసయైనవారు తమ యొక్క శరీరములను ఆత్మను నశించి పోకుండా మధ్యపాన బానిసత్వమునుంచి దేవుడు కాపాడుటకు బారముతో ప్రార్థించరండి.

2) మధ్యపానము మత్తుచేత కలిగే ప్రమాదాలు ఆటంకపరచబడుటకును, మరణములు కలుగకుండునట్లును దేవుడు కాపాడుకొనునట్లును ప్రార్థించండి.

3) మత్తుకు బానిసయై తమ యొక్క ప్రాణములను తినివేసే పాఠశాల కళాశాలలకు వెళ్లే విద్యార్థులు మరియు యవ్వనస్థులను దేవుడు విడిపించునట్లును ప్రార్థించండి.

4) మత్తు పదార్థములు మరియు మధ్యపాన వ్యాపారము ఆటంకపరచబడుటకు ప్రభుత్వము ముందుకు వచ్చుటకు ప్రార్థించండి.

## వర్షము

ఋతువుల మార్పులవలన ఇండియాలో అధిక వర్షపాతము మరియు వరదచేత ప్రభావములు ఏర్పడుచున్నది జూన్ 1వ తేది మొదలుకొని సెప్టెంబరు 30వ తేదీ



వరకు ఇండియాలో 934.8 మి.మీటర్ల వర్షము నమోదు చేయబడియున్నది 2024 ఋతువర్షము కాలములో కురిసిన వర్షము కారణముగా ఇండియా యొక్క పలు ప్రాంతములలో కఠిణమైన వరద మరియు కొండచరియలు ఏర్పడుట. వర్షముచేత అస్సాం రాష్ట్రం, గుజరాతులో, ఆంధ్రాలోను పెద్ద వరద ఏర్పడి పెద్ద భారీ ప్రభావము కలిగినది. కేరళా యొక్క వయనాడులో నేలచరియలు ఏర్పడి ఇంకా బాధింపును కలిగించినది.

### ప్రార్థన విన్నపములు !

1) ఇండియా యొక్క పలురకాల రాష్ట్రములు వరద మరియు నేలచరియలు ఏర్పడుటకు ప్రభావములు కలుగకుండునట్లు ప్రార్థించండి.

2) వరదచేత తమ నివాసములను, సొంతములను కోల్పోయి పరితపించుచున్నది లక్షలకొలది కుటుంబములకు ప్రార్థించండి.

3) డిసెంబరు నెల వర్షాకాలము అయినందు వలన ఇండియాలో ఏ ఒక్క ప్రాంతమును ప్రకృతిచేత ఎటువంటి నాశనములును కలుగకుండునట్లు కాపాడబడునట్లు ప్రార్థించండి.

4) ఆశీర్వాదకరమైన వర్షము కురియునట్లు, వర్షము చేత ఎటువంటి మరణములు కలుగకుండునట్లు దేవుడు ప్రకృతికి ఆజ్ఞాపించునట్లు ప్రార్థించండి.

## తుపాను గాలి



ప్రపంచములో మిక్కిలి ఎక్కువగా వాయు కాలుష్యము కలిగిన దేశములలో ఇండియా ఒకటి. ఇందులో మన ఢిల్లీ మిక్కిలి కాలుష్యము నిండిన రాజధాని. వాయు కాలుష్యముచేత 8లో ఒక మరణమును ఏర్పడుచున్నది. వాయు కాలుష్యము ప్రపంచములో ప్రతి సంవత్సరము ఏడు మిలియన్ ప్రజలను చంపుచున్నది అని WHO నివేదిక తెలియజేయుచున్నది. ప్రపంచములో అతి మోసమైన వాయు కాలుష్యము గల 30 నగరములలో 21 నగరములు ఇండియాలో కలదు. ప్రతి రోజు, అయిదు సంవత్సరములు నిండిన సుమారు 2,000 పిల్లలు వాయు కాలుష్యము కలిగించే శారీరక ప్రభావములు చేత మరణించుచున్నారు అని యూనిసె నివేదిక తెలియజేయుచున్నది. 2021వ సంవత్సరములో ప్రపంచములో 81 లక్షల ప్రజలు మరణములకు వాయు కాలుష్యము కారణముగా ఉండినది అని, ఇది అయిదు సంవత్సరములు నిండిన పిల్లలతో పాటు మరణముకొరకైన రెండవ పెద్ద ఆపదకు కారణముగా ఉన్నది అని వెల్లడించియున్నది.

### ప్రార్థన విన్నపములు !

1) వాయు కాలుష్యము చేత ఏర్పడే రోగములచేత కలుగే మరణములు ఆటంకపరచబడునట్లు ప్రార్థించండి.

2) దేశము శుభ్రమైన గాలిని పీల్చుటకు, కాలుష్యమును కలిగించే అపరిశుభ్రతలు ఆటంకపరచబడునట్లు ప్రార్థించండి.

3) వాయు కాలుష్యము చేత పిల్లలు ప్రభావితమయ్యి మరణమును కలిగించును, సూక్ష్మజీవులు పూర్తిగా నశించబడునట్లు ప్రార్థించండి.

4) వాయు కాలుష్యమునకు కారణముగా ఉండే పరిశ్రమలనుంచి వెలువడే వ్యర్థాలు ప్రజలకు బాధింపును కలిగించుచున్నది సరైన పద్ధతిలో చేయుటకు ప్రభుత్వము ఉత్తర్వులు జారిచేయునట్లు ప్రార్థించండి.

# NISUIN BERIYTH

## (వివాహ నిబంధన) భాగము – II



NISUIN BERIYTH అని హెబ్రీబాషలో అర్థం 'Marriage Covenant' గురించి గడచిన పది బాగములుగా ధ్యానించుచు వచ్చాము. ఈ నెల, వివాహము ఒప్పందమునకు ప్రవేశించిన దేవుని పిల్లలకొరకైన దేవుని సలహాలతో ఈ శీర్షికను ముగించబోవుచున్నాము.

### ఎదురుచూపులు

భర్తగా ఉండని, భార్యగా ఉండని, కన్నవారిగా ఉండని, తోడబుట్టినవారిగా ఉండని క్రొత్తగా కుటుంబ జీవితములో ప్రవేశించే ప్రతి ఒక్కరిని గురించి కొన్ని ఎదురుచూపులు కలవు. దేవుని సహాయముచేత మొదటగా మీరు జీవిత భాగస్వామిని, వారి యొక్క కుటుంబముయొక్క ముఖ్యమైన ఎదురుచూపులను తెలుసుకొనుటకు ప్రయత్నించండి. తరువాత దేవుని కృపచేత మీరు వాటిని పూర్తి చేయునప్పుడు కుటుంబములో దేవుని ప్రేమ ఎక్కువ కనబడును.

### నిశ్శబ్దం యొక్క గొప్పతనము

క్రొత్త కుటుంబ సభ్యులు అందరిని మీరు అర్థం చేసుకునేంత వరకు "తన జీవితము జ్ఞానము కలిగిన గుణాతిశయములు కలిగిన స్త్రీ" వలె మీరు ఉండుట ఆవశ్యకము. మౌనముగా ఉండుటకు ఒక కాలము కలదు అని ప్రసంగి చెప్పుచున్నట్లు మీరు మౌనముగా ఉండి అందరిని అర్థం చేసుకొనవలసిన అవసరత ఉన్నది.

### సంభాషణ యొక్క ముఖ్యత్వము

అదే సమయమునందు కొన్ని సమయములలో, కుటుంబములలో గల కొన్ని వివాదాలు కలుగుటకు అవకాశము కలదు. ఆ సమయములయందు సంభాషించవలసినది ఆవశ్యకము. "మృదువైన ప్రత్యుత్తరము ఉగ్రతను మార్చును కఠినమైన మాటలు కోపమును రేపును" అనే దేవుని వాక్యమును గుర్తుంచుకొని మృదువుగా, మంచిదైన మాటల ద్వారా కలిసి మాట్లాడి చిన్న చిన్న సమస్యలను పెంచుకొనకుండా వేరుతో నశింపజేయుట మిక్కిలి ఆవశ్యకము.



### ఇంటి పనులలో చురుకుదనం

"చురుకుదనము కలిగినవాని చేతులో సంపదను సృష్టించును" అని లేఖనము చెప్పుచున్నది. సమయమును తగ్గించి పడుకను వదిలి జీవించకుండా, వేకువజామున లేచి దాని దాని సమయమునందు ఆయా పనులను చేసి ముగించినట్లయితే మిక్కిలి ముఖ్యమైనదగును. ఒకరిని ఒకరు అర్థం చేసుకొని పనులను పంచుకొని చేసినట్లయితే మంచిది. సాధ్యమైన పనిలో ప్రణాళికతో దాని దాని సమయములలో చేసి ముగించవలెను. అనేకులు గర్వహృదయులు తాము చేయగలిగిన చిన్న చిన్న పనులను కూడ తాము చేయకుండా పనిమనుష్యులను నియమించి, చేతి నిండుగ డబ్బులు ఇచ్చి వారిని ఆనుకొనే జీవించే జీవితము ఎంచుకొనుచున్నారు. ఇంకా కొందరు తమ వల్ల సాధ్యపడినను సుఖబోవ జీవులుగా వండకుండానే భోజనము



చేయుటకు కోరెదరు. కాబట్టి Zomato, Swiggy వంటివాటిలో ఆర్డరు చేసుకుని ప్రతిరోజు భోజనము చేసెదరు. ఆ విధముగా లేకుండా సోమరితనాన్నికి స్థానమివ్వకుండా కుటుంబ పరిస్థితిని పరిగణనలోనికి తీసుకొని మహిళలు వండుటను, ఇంటి పనులను చక్కగా నేర్చుకొని సామర్థ్యము కొలది చేసేది మిక్కిలి ఆవస్యకము.

## ఆదాయము

కుటుంబములో ఆదాయము నెలవారి జీతముగా ఉండినను, వ్యాపారముగా ఉండినను, భర్త భార్య కలిసి ప్రార్థించి ప్రభువు ఇవ్వవలసిన దశమ భాగమును (పదిలో ఒక వంతు) లెక్కించి సరిగ్గా ఇవ్వవలెను. తరువాత మిగిలిన ధనముతో మిగిలిన అత్యవసరమైన వస్తువులకు ప్రాముఖ్యతనిచ్చుట మంచిది. చేర్చుకొనుటకు అని ఒక భాగమును దాచియుంచుట మిక్కిలి ఆవస్యకము.

## కుటుంబ త్రిభుజము

ఒక త్రిభుజమునకు మూడు చుక్కలు కలవు. వాటిలో తలయైన చుక్కకు క్రీస్తుకు, ఇతర రెండు చుక్కలకు భార్య, భర్తలుగా ఎంచవలెను.


భర్త, భార్య ఒంటరి తనముగా ప్రార్థన జీవితములో ధృఢముగా కలిసి ఉండుట ఆవస్యకము. దేవునితో గల సంబంధమును ఎవ్వరి కొరకును తగ్గించుకొనుటకో వదులుకొనకూడదు. ఇద్దరు ప్రతిరోజు ప్రారంభించునప్పుడు చేతులు జోడించుకొని ప్రార్థించి




ప్రారంభించవలెను. అప్పుడు ఇద్దరికి ఒక మనస్సు, ఒకే హృదయము కలుగును. కుటుంబ విషయము ఏదైనను సరే ఇతరుల వద్ద చెప్పుటను తప్పించి దేవునికి తెలియజేయుట ఆవస్యకము.

అబ్రాహాము, సంతానము లేదనే సమస్యను దేవుని వద్ద తెలియజేసి వేచియున్నారు. కాని ఆయన భార్య సారా ఓపికతో వేచియుండలేదు. తన యొక్క తన సమస్య కొరకైన పరిష్కారమును ఇతర మనిషి ద్వారా తీర్చుకొనుటకు ఇష్టపడెను. ముగింపు తనకు బానిస స్త్రీ చేత తాను చులకనగా తలంచబడే పరిస్థితి కలిగినది. తరువాతి రోజులలో వాగ్దానము చొప్పున పుట్టిన ఇస్సాకును, మాంసము చొప్పున పుట్టిన ఇశ్మాయేలు ఎగతాళి చేసే పరిస్థితి.

అదే సమయమునందు ఇస్సాకును చూడండి. గొడ్రాలైన తన భార్య కొరకు ప్రభువును చూచి వేడుకొన్నారు. వివాహమగునప్పుడు ఆయన యొక్క వయస్సు నలుబది. పిల్లలు పుట్టేటప్పుడు వయస్సు అరువది (ఆది. 25:20-26). దాదాపుగా ఇరువది సంవత్సరములు వేచియుండే పరిస్థితి. అయినను తన యొక్క సమస్యను



ఇతరులవద్దనో, ఎందుకు తన తండ్రివద్దనో కూడ వెళ్ళి, 'నా భార్య పిల్లలను కనుటకు బ్రతిమలాడండి' అని చెప్పలేదు. అనగా తన యొక్క కుటుంబ సమస్యను ఇతరుల వద్ద చెప్పుకొనకుండా తన దేవునివద్ద మాత్రమే పంచుకొని, కవల పిల్లల ఆశీర్వాదమును పొందుకొన్నారు.

ఈ విధముగా కుటుంబ త్రిభుజాన్నికి ప్రాముఖ్యతను ఇచ్చి ప్రతిరోజు సరైన లేఖన పఠణము, ప్రార్థన జీవితములో ముందుండవలెను. దానిని విరుగగొట్టుటకో, బలహీనపరచుటకో, భర్త, భార్య ఎవ్వరును అనుమతించకూడదు. 'మూడురెట్ల త్రాడు త్వరగా తెగదు' అని లేఖన వాక్యము చెప్పుచున్నది. ఈ విధముగా భర్త, భార్య దేవునితో కలిసి మూడురెట్ల త్రాడుగా ఉండినట్లయితే, వారియొక్క సంతోషము నిండిన విజయము కలిగిన కుటుంబ జీవితమును ఆటంకపరచుటకు ఎవ్వరి ద్వారాను సాధ్యపడదు.

ప్రియమైన దేవుని పిల్లలారా, మీ యొక్క ఇంటి జీవితము మధురముగానే అమర్చబడుటకు దేవకుమారుడు యేసయ్య యొక్క మధురమైన నామములో ఆకాంక్షించి సెలవుతీసుకుంటున్నాను. కృతజ్ఞతలు.

**NISUIN BERIYTH ఇంతటితో ముగియుచున్నది. God Bless You…**

# నైనుగా నరకం!

భాగము – 9

హల్లో friends, మనలను నరకమునకు తీసుకొని వెళ్ళుటకు సాతాను తీసే గోతులే పాపము. గడచిన 10 నెలలు నరకమునకు మనలను తీసుకొని వెళ్ళే విషయములను గురించి, వాటినుంచి ఎలా తప్పించుకొనవలెను అనే విషయమును గురించి పలు విషయములను నేర్చుకొన్నాము. ఈ నెల ఈ శీర్షికలో చివరి భాగముగా సాతాను తీసే ఇంకొక గోతి అయినటువంటి అంత్యక్రీస్తు అయినటువంటి ముద్రను గురించి చూడబోవుచున్నాము.

## 666

హల్లో friends మనలను నరకమునకు తీసుకొని వెళ్ళుటకు సాతాను తీసే గోతులే పాపము. గడచిన 10 నెలలు నరకమునకు మనలను తీసుకొని వెళ్లే కార్యములను గురించి, వాటినుంచి ఎలా తప్పించుకొనవలెను అని పలు విషయములను గురించి నేర్చుకొన్నాము. ఈ నెల ఈ శీర్షికలో చివరి భాగముగా సాతాను తీసే ఇంకొక గోతిని గురించి అంత్యక్రీస్తును గురించి ముద్రనుగురించి చూడబోవుచున్నాము.



## ఎవరు ఈ అంత్యక్రీస్తు?

అంత్యక్రీస్తు అనబడేవాడు సాతాను యొక్క త్రిత్వములో ఒకడు. క్రీస్తు వ్యతిరేకముగా పనిచేసేవాడు. ఇతనిని గురించి లేఖనము, మోసపుచ్చే వాడు అని, ఎదిరించి నిలబడే వాడు అని, తనను హెచ్చించుకొనువాడు అని, దేవుని యొక్క ఆలయములో దేవుని వలె కూర్చొని తనను దేవుడు అని చూపించుకునే వాడు అని, దుష్టుని కుమారుడైన పాప మనిషి అని, అక్రమకారుడు అని చెప్పబడుచున్నది (2 థెస్సలో.2:3,4,9,10). నిజమైన అంత్య క్రీస్తు ఇంకా రాలేదు. కాని అంత్య క్రీస్తు ఇంకా బయటపడలేదు. కాని అంత్య క్రీస్తు యొక్క ఆత్మను కలిగినవారు భూమి మీద ఉన్నారు; వారినే లేఖనము అంత్యక్రీస్తులు అని పిలుచుచున్నది (1 యోహాను 2:18).

## అంత్యక్రీస్తు యొక్క రాకడకు సూచనలు ఏమి?

వాని యొక్క రాక సాతాను యొక్క పని చొప్పున సమస్త బలముతోను, నానా విధములైన సూచక క్రియలతోను, మహత్కార్యములతోను ఉండును అని లేఖనము చెప్పుచున్నది (2 థెస్సలో. 2:9,10). అంత్యక్రీస్తు వచ్చునప్పుడు అనేకులు వంచించబడెదరు. అనేక మోసపూరితమైన అద్భుతములు జరుగును. అందుకు సూచనగా నేడు మంచి నీటిని ద్రాక్ష రసముగా మార్చుట, ప్రత్యేకముగా ఒకని యొక్క DVD క్యాసెట్ ద్వారా సాతాను తరుముట, ఇంకా కొన్ని స్థలములలో ప్రార్థన చేయనవసరములేదు యేసయ్య ప్రార్థించేశారు, ఉపవాసము అవసరము లేదు యేసయ్య ఉపవసించారు,

ఉపవాసము చేయుటకన్నా dance చెయ్యి అందులో శక్తి కలదు వంటి మాటలను చెప్పి ప్రజలను వంచించును.

## అంత్యక్రీస్తు రాకడకు సాతాను ఎలా హృదయమును సిద్ధపరచుచున్నాడు?

### ONE WORLD GOVERNMENT




**One world Government** నేటి కాలములో ప్రపంచములో విస్తృతంగా మాట్లాడబడే మాటా one world, one Government, one card, one ration, one currency, one religion అని అన్ని దేశములలోను ఈ మాటాలను use చేస్తున్నారు. అంత్య క్రీస్తు ప్రపంచమును తన ఒకనియొక్క హస్తములో ఉంచుకొని పాలన చేయుటకు సాతాన ఇప్పుడే ప్రపంచమును సిద్ధపరచుచున్నాడు.

### RED HEIFER (ఎర్రటి పెయ్య)


యెరూషలేములో 3000 సంవత్సరములకు ముందుగా నిర్మించబడిన దేవాలయము 2 సార్లు కూల్చబడి ప్రస్తుతం ఒక ఇస్లామీయుల మసూదిగా అక్కడ ఉన్నది. అంత్యక్రీస్తు యెరూషలేమును కేంద్రముగా చేసుకొని



ఏడు సంవత్సరములు ప్రపంచమును పరిపాలించును. అందుకు సూచనగా, వాడు తనను తాను మెస్సియా అని యూదులను నమ్మించుటకు 3వ సారి యెరూషలేము దేవాలయమును నిర్మించి, లోపల ప్రవేసించుటకు ఎర్రటి పెయ్యను బలి అర్పించెదరు. 2000 సంవత్సరములకు ముందు నశించిపోయిన జాతియైన ఎర్రటి పెయ్యను ఇప్పుడు ఉండే టెక్నాలజి ద్వారా రూపొందించి అంత్యక్రీస్తు యొక్క పాలనకు సమస్త ఏర్పాట్లను సాతాను చేయుచున్నాడు.

## 666 ముద్ర

నేడు లోకములో ఇంగ్లీషు common language అని చెప్పబడియున్నది అది అందరికి తెలియదు. అందరు ఎరిగి అర్థం చేసుకొనగలిగిన ఒక language గా number language. చదవనివారికి కూడ number గురించి తెలియును. నేడు ప్రపంచం మొత్తము డిజిటల్ ఆధారముగ చేసుకొనుచున్నది. QR Code ద్వారా ధనమును మార్పిడిచేయుచున్నారు.



అంత్యక్రీస్తు లోకము మొత్తము పరిపాలించేటప్పుడు ప్రజలను పర్యవేక్షించుటకును తన నియంత్రణలో ఉంచుకొనుటకును ఒక ముద్రను ఉంచుకొని వయస్సు బేదము లేకుండా అందరి యొక్క నెత్తిమీద లేదా కుడి చేతి మీద ముద్రించుకొనునట్లు చేయును. 666 ఆ ముద్ర యొక్క సంఖ్య. ముద్రను ముద్రించుకోనివారు అంగడిలోనికి వెళ్ళి కొనుటకో అమ్ముటకో సాధ్యపడదు (ప్రకటన. 13:15-18). ఇందుకు ముందుగానే బియ్యముకన్నా చిన్నదిగా ఉండే చిప్పును Tesla సంస్థ యొక్క యజమాని Elon Musk కనిపెట్టియున్నారు. అందులో 20 లక్షలకన్నా ఎక్కువగా dataను స్టోర్



చెయ్యగలము. కరోనా కాలములో లాక్ డౌన్ నిబంధన కలిగిన తరువాత కాంప్లెక్స్, షాపింగ్ మాల్, hospital వంటి స్థలములకు లోపలికి వెళ్లేటప్పుడే gun వంటిది ఒకదానిని చూపించేటప్పుడు మనకే తెలియకుండా చేతినో నుదుటినో చూపించాము. కరోనా కాలములో సాతాను దానిని చేయించి ప్రజలను సిద్ధపరచాడు. అమెరికాలో గల ఒక ప్రముఖ కంపెనీ తన యొక్క వర్కర్ల వద్ద ఇష్టమైనవారు ఆ చిప్పును పొందుపరచుకొనవచ్చును అని చెప్పినది. మొదటగా ఇష్టము కలిగినవారు పొందుపరచుకుందాము అని చెప్తారు; తరువాత అందరు పొందుపరచుకొనాల్సిందే అని బలవంతము చేసెదరు. ఇది అంత్యక్రీస్తు ముద్ర కాదు. కాని అంత్య క్రీస్తు వచ్చి ప్రపంచమును పరిపాలించుటకు అన్ని సిద్ధపాటు పనులు తీవ్రముగా జరుగుచున్నది.

## లేఖనము ఏమి చెప్పుచున్నది?

ఆ ముద్రను వినియోగమునకు తీసుకొని వచ్చేటప్పుడు మంచిదానివలెనే చూపించెదరు. దీనిని ముద్రించుకుంటే మీరు అంగట్లో వస్తువులు కొనేటప్పుడు lineలో నిలబడవలసిన అవసరములేదు, పిల్లలు తరలించబడుటను నియంత్రించవచ్చును, సైన్యములో తరలించబడే సైనికులు కనిపెట్టబడెదరు. వికలాంగులు మరియు చదివే జ్ఞానములేనివారు తమకు అవసరమైన సమాచారములను ఈ chipను పొందుపరచుకొనుట ద్వారా పొందుకొనవచ్చును అని చెప్పి ప్రజల మధ్యలో ఒక hype create చేసెదరు. కాని, అంత్యక్రీస్తు పాలనలో ఆ ముద్రను ధరించుకొనేవాడు అగ్ని చేతను గంధకములచేతను బాధించబడును. వానికి రాత్రి పగలు విశ్రాంతి లేదు, పరలోక భాగ్యమును కోల్పోవును అని లేఖనము చెప్పుచున్నది (ప్రకటన. 14:9-11). కాని ముద్రను ధరించుకొననివారు పరలోక రాజ్యమును పొందుకొని వెయ్యేండ్ల యేసయ్యతో భూమిమీద పరిపాలించెదరు (ప్రకటన. 20:4). కొద్ది మంది వినెదరు; 'ఆ ముద్రను ముద్రించుకొనిన తరువాత తీసివేయవచ్చునా?' లేదు. అది ఒకసారి పొందుపరచినట్లయితే అది శరీరములో ఏ భాగములో ఉన్నది అని తెలుసుకొనలేదు. దానిని మరలా తీయుటకు కుదరదు. అప్పుడు ఎలా



అంత్య క్రీస్తుయొక్క పరిపాలననుంచి తప్పించుకొనుట అని అడిగినట్లయితే, మీరు భయపడనవసరములేదు. ఆ ఏడు సంవత్సరాల ఉపద్రవ కాలమునకు ముందుగానే యేసయ్య యొక్క రహస్య రాకడ ఉండును. ఎవరైతే రక్షించబడి పరిశుద్ధముగా జీవించి ఆయన యొక్క చిత్తమును నెరవేర్చుచున్నారో వారు రహస్య రాకడలో తీసుకొనబడి, అంత్యక్రీస్తు యొక్క పరిపాలనకు తప్పించుకొనెదరు. భూమిమీద విడువబడినవారు అంత్యక్రీస్తు యొక్క పాలనలో వాడు ఇచ్చే ముద్రను తీసుకోనకుండా హతసాక్షిగా మరణించినట్లయితే మాత్రమే పరలోకము వెళ్లుటకు సాధ్యపడుతుంది.

**దీనిని చదివే యవ్వన సహోదరుడా సహోదరీ! మనము జీవించుచుండే ఈ అంత్యకాలములో, అపవాదియైనవాడు ఎలాగైన మనలను మోసపుచ్చి నైసుగా నరకమునకు తీసుకొని వెళ్లుటకు పలు విషయములకు తీవ్రముగా చేయుచున్నాడు. ఆత్మలో మెలకువగలవారిగా ఉండి పరలోక భాగ్యమును పొందుకొనెదము.**

# క్రిస్మస్ వచ్చింది!!

క్రిస్మస్ వచ్చిందంటేనే మనకు పలు వస్తువులు, మనుష్యులు మరియు సంఘటనలు జ్ఞాపకమునకు వచ్చినను, ఏమేమి నక్షత్రములలో, అలంకార బల్బులను వెలిగింపజేసి దానిని చూసి సంతోషించుచున్నాము. దీనికన్నా పెద్ద సంతోషము ఆనందము ఇచ్చే ఒక నక్షత్రమును గురించి ధ్యానించబోవుచున్నాము.

## పరిపాలించు నక్షత్రము

ఒక నక్షత్రము యాకోబులో ఉదయించును (సంఖ్యా 24:17). ప్రవక్తలద్వారా ముందుగానే ప్రవచించబడి, ఇశ్రాయేలును పరిపాలించుటకు లేచిన నక్షత్రమే మన దేవుడైన యేసు క్రీస్తు! ఈ క్రిస్మస్ రోజులలో, నన్ను పరిపాలించేవారు జన్మించియున్నారు; దాని సూచనే ఈ నక్షత్రము అని ఇతరులకు, మీ ఇంటికి వచ్చేవారికి చెప్పండి. ఎలయనగా క్రీస్తు జన్మించేటప్పుడు ఆ నక్షత్రమును చూసిన జ్ఞానులు, యూదుల రాజుగ పుట్టినవాడెక్కడ నున్నాడు? (మత్తయి.2:2) అని చెప్పారు. మీ ఇంట్లో ఉండే నక్షత్రమైనటువంటి యేసయ్యను మీ హృదయములో రాజుగా అంగీకరించకుండా ఆయన జననమును జరుపుకొనుటలో అర్థం లేదు.

## ఆనందింపజేసిన నక్షత్రము

వారు ఆ నక్షత్రమును చూచి, అత్యానందభరితులై (మత్తయి 2:10). ప్రతి సంవత్సరము క్రిస్మస్ రోజును జరుపుకునేక్రైస్తవులు ఇంకా చీకటిలోనే ఉండిన విధముగానే జరుపుకుంటే అది మిక్కిలి పరితాపమునకు చెందినది అనేదానిని తెలుసుకొనవలెను. మీ జీవితము యొక్క చీకటియైనటువంటి పాపములైన జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, వ్యభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, బేధములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు (గలతీ 5:19,21) వంటివాటితో క్రిస్మస్ చేసుకొనకుండా, వెలుగైనటువంటి క్రీస్తుని ఈ సంవత్సరములో కనుగొని ఆ ఆనంద సంతోషముతో ఈ రోజుని జరుపుకొనండి.

## అద్భుత మార్గదర్శకమైనటువంటి నక్షత్రము

నక్షత్రము ఆ శిశువు ఉండిన చోటికి మీదుగా వచ్చి నిలుచువరకు వారికి ముందుగా నడిచెను (మత్తయి 2:9). జ్ఞానులు చూచిన నక్షత్రము వారిని యాకోబునుంచి ఉదయించిన నక్షత్రమును చూచుటకు నడిపించినది. క్రిస్మస్ కాలములలో మనము తలంచుకొను ఈ నక్షత్రమో నిత్య జీవమునకు నేరుగా మనలను నడిపించును, ఆయనే మార్గముగాను వచ్చారు. కాబట్టి, క్రిస్మస్ రోజును తలంచుకొను మార్గముగా జన్మించియున్నారు అనేదానిని తలంచుకొనవలెను. నేనే మార్గము (యోహాను 14:6), నా మార్గమును ఒకడు లోపలప్రవేశించినట్లయితే, అతడు రక్షించబడును (యోహాను 10:9) అనే దేవునియొక్క వాక్యము చొప్పున ఆయన మార్గములో నడిచెదము.








# బెసలేలు





**పేరు:** బెసలేలు (నిర్గమ, 31:2-5), (నిర్గమ 36:2).

**వంశం:** యూదా గోత్రము, ఊరు కుమారుడు.

**పేరు అర్థం:** యూదా గోత్రము, ఊరు కుమారుడు.

## ఎవరు ఈ బెసలేలు?

దేవుడు ఐగుప్తునుంచి, వాగ్దానము చేసిన కనానుకు తీసుకొని వెళ్లిన ఇశ్రాయేలు ప్రజలలో బెసలేలు ఒకరు. ఐగుప్తులో బెసలేలు బానిసగా ఉండినప్పుడు ఇటుక కోసే పనినే చేసెను. కాని బానిసత్వము సంకెళ్ళు తెంపివేయబడి వాగ్దానము చేసియున్న కనానుకు వెళ్ళే మార్గములో మహోన్నతమైన దేవునికి సమాజ మందిరము నిర్మించుటకును, విచిత్రమైన పనిముట్లను చేయుటకును ఆహ్వానించబడినవాడు.

## బెసలేలు గుణాతిశయములు (నిర్గమ. 31:2-5)

1. దేవుని ద్వారా పేరు పెట్టి పిలవబడినవాడు.

2. విచిత్రమైన పనిముట్లను ఆలోచించి చేయుటలో సిద్ధహస్తుడు.

3. జ్ఞానము, బుద్ధి, వివేకము కలిగినవాడు.

4. దేవుడు చెప్పుటను మాత్రము చేయువాడు.

5. దేవుని ఆత్మచేత నింపబడినవాడు.

6. దేవుని సమాజ మందిర నిర్మాణపు పనిలో ఎలా చెయ్యవలెను అని మోషే చెప్పినవెంటనే, దాని ప్రకారము చేసి ముగించినవాడు.

## బెసలేలు యొక్క అర్పణ

బెసలేలు దేవుని యొక్క భక్తునిగా శక్తివంతముగా ఐగుప్తులోను, ఎర్రసముద్రమును విభజించుటలోను, దేవుడే అగ్నిని మోషేతో మాట్లాడుటను చూచియుండవచ్చును. దీని నిమిత్తముగా బెసలేలు దేవుని యొక్క మహోన్నతమైన పనికి తనను అప్పగించుకున్నారు. మోషే పనులను వివరించి చెప్పేటప్పుడు, నాకు జ్ఞానము ఉన్నది అని చెప్పకుండా "ప్రజ్ఞ పుట్టించెనో" (నిర్గమ. 36:2) దేవుని యొక్క పనిని చేసి ముగించెను. గొప్పతనముకొరకో, తన యొక్క జ్ఞానమును తెలియజేయుటకొరకో పరిచర్య చెయ్యకుండా, చేసే పనిలో దేవుని యొక్క నామము మహిమపరచబడుటకు చేసినారు బెసలేలు. దేవుని యొక్క నీడగా పనిచేసాడు.

## మనము నేర్చుకొనవలసినది

మనము మనయొక్క స్వంత జ్ఞానమును ఉపయోగించుకొనకుండా. దేవుని ద్వారా జ్ఞానమునుపొందుకొని ఆయన ఏమి చెప్పుచున్నారో దాని ప్రకారము చెయ్యవలెను. బెసలేలువలె మనకు అనుగ్రహించబడిన పనిలో పూర్తి మనస్సుతో, ఉత్సాహముతోను పనిని చెయ్యవలెను.